**ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి**

**అప్పిలేటు అధికార సంస్థ ముందు అప్పీలు దాఖలు చేయు విధానము**

**2004 లో 4వ నిబంధన**

**(ఆంధ్రప్రదేశ్ అసాధారణ రాజపత్రము రెండవ భాగములో 10.3.2004న ప్రచురించబడినది)**

**ఉపోద్ఘాతము:**

అనధికారికంగా విద్యుత్తును వాడినందుకు గాను 126వ పరిచ్ఛేధము క్రింద నిర్ధారణ అధికారి జారీ చేసిన అంతిమ ఉత్తరువుపై, అప్పిలేటు అధికార సంస్థకు అప్పీలు చేయు విధానమునకు సంబంధించి కేంద్ర విద్యుత్ చట్టము యొక్క 127వ పరిచ్ఛేధములో తెలుపబడింది. అంతిమ ఉత్తరువు వలన నష్టపడిన వ్యక్తి, సదరు ఉత్తరువు వచ్చిన 30 రోజుల లోపల, రాష్ట్ర మండలి నిర్ణయించినట్టి ఫీజును జతపరచి అట్టి రూపములో మరియు అట్టి రీతిలో ధృవీకరించి, అప్పీలును దాఖలు చేయవచ్చును.

సదరు అప్పీలును దాఖలు చేయుటకై దాని రూపమును, ధృవీకరించు పద్ధతిని మరియు చెల్లించవలసిన ఫీజును నిర్దేశిస్తూ ముసాయిదా నిబంధనను తయారుచేసి, దానిపై సలహాలనూ, సూచనలనూ కోరుతూ దానిని ది.10.12.2003 న ఆంధ్రప్రదేశ్ రాజపత్రములో ప్రచురించడమైనది. ఆసక్తి గల వారి నుండి సలహాలనూ, సూచనలనూ 31.12.2003 లోగా కోరుతూ పత్రికా ప్రకటన కూడా జారీ చేయడమైనది. వివిధ ప్రయోజనములను తెలుపుతూ రెండు సంస్థల నుండి మరియు ఇద్దరు పంపిణీ అనుమతిదారుల నుండి సలహాలు, సూచనలూ మండలికి అందినవి.

మండలి, ఆ సలహాలనూ, సూచనలనూ పరిగణనలోనికి తీసుకొని ముసాయిదా నిబంధనలో అవసరమైన చోట తగిన మార్పులు చేయడమైనది.

కేంద్ర విద్యుత్ చట్టము, 2003 యొక్క 127వ పరిచ్ఛేధము మరియు 181వ పరిచ్ఛేధపు ఉప పరిచ్ఛేధము (2) లో ఖండము (జెడ్ ఓ) ద్వారా లభించిన అధికారమును మరియు ఈ విషయంలో వీలు కలిగించే అన్నీ అధికారములనూ వినియోగిస్తూ, అప్పిలేటు అధికార సంస్థ ముందు అప్పీలు దాఖలు చేయు విధానమును

తెలుపుతూ, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఈ నిబంధనను జారీచేయడమైనది:

1. <u>సంగ్రహనామము, ప్రారంభము మరియు అర్థాన్వయము:</u>

(1) ఈ నిబంధనను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ( అప్పిలేటు అధికార సంస్థ ముందు అప్పీలు దాఖలు చేయు విధానము) నిబంధన, 2004 అని పిలువవచ్చును.

(2) ఈ నిబంధన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అనుమతిదారులకు వారివారి సరఫరా ప్రాంతములలో వర్తించును.

(3) ఈ నిబంధన ఇందునిమిత్తము మండలి ప్రకటన ద్వారా తెలుపు తేదీ నుండి అమలులోనికి వచ్చును.

2. <u>నిర్వచనములు:</u>

**ఈ నిబంధనలో సందర్భమును బట్టి వేరే అర్థము ఉన్ననే తప్ప;**

(ఏ) "చట్టము" అనగా కేంద్ర విద్యుత్ చట్టము, 2003 అని అర్థము;

(బి) "అప్పిలేటు అధికార సంస్థ" అనగా 127వ పరిచ్ఛేధపు ఉప పరిచ్ఛేధము (2) క్రింద నిర్ణీతపరచిన అధికార సంస్థ అని అర్థము;

(సి) "మండలి" అనగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి అని అర్థము;

(డి) "అనుమతిదారుడు" అనగా సంబంధిత సరఫరా ప్రాంతములో వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేయు పంపిణీ వ్యవస్థను నిర్వహించి, నడుపుటకు అధికారమీయబడిన పంపిణీ అనుమతిదారుడు అని అర్థము;

(ఇ) "నెల" అనగా క్యాలండరు నెల అని అర్థము. రెండు వరుస మీటరు రీడింగులమధ్య సుమారు 30 రోజుల వ్యవధిని కూడా బిల్లింగు నిమిత్తము నెలగా భావించవలెను.

(ఎఫ్) ఇందులో ఉపయోగించబడి, నిర్వచించబడని పదబంధములన్నీ చట్టములో నిర్వచించబడినట్లయితే, చట్టంలో వాటికి చెప్పబడిన అర్థమునే కలిగియుండును. ఇందులో ఉపయోగించబడి, ఈ నిబంధనలోగాని లేక

చట్టములో గాని నిర్దిష్టముగా నిర్వచించబడని ఇతర పదబంధములు, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్కరణ చట్టము, 1998 లో నిర్వచించబడినట్లయితే, ఆ పద బంధములు విద్యుత్ చట్టము, 2003 లోని నిబంధనలకు వ్యతిరేకము కానంతవరకు, సదరు 1998 చట్టములో వాటికి తెలిపిన అర్థమునే కలిగియుండును.

3. <u>అప్పీలును దాఖలు చేయుట:</u>

(1) చట్టము యొక్క 126వ పరిచ్ఛేధము క్రింద చేసిన అంతిమ ఉత్తరువు వలన నష్టపడిన వ్యక్తి ఆ ఉత్తరువు తేదీ నుండి 30 రోజుల లోపల అప్పిలేటు అధికార సంస్థకు అప్పీలు చేసుకొనవచ్చును.

(2) నిర్ధారించిన మొత్తములో మూడవ వంతు మొత్తమును నగదు రూపములోగాని, బ్యాంకు డ్రాఫ్టు రూపములో గాని అనుమతిదారునివద్ద డిపాజిటు చేసి అట్టి డిపాజిటుకు సంబంధించిన పత్ర రూపములో రుజువును అప్పీలుకు జతపరచిననే తప్ప, అప్పీలు అనుమతించబడదు.

(3) అప్పీలు, అనుబంధములో నిర్ణీతపరచిన నమూనా రూపములో ఉండవలెను.

(4) అప్పీలు విజ్ఞాపన పత్రమును అనుబంధములో నిర్ణీతపరచినరీతిలో ధృవీకరించి దానిపై సంతకము చేయవలెను.

(5) అప్పీలుకు ఈ క్రింద తెలిపిన ఫీజును జతపరచవలెను:

| <u>నిర్ధారించిన మొత్తము</u> | | <u>ఫీజు</u> |
|---|---|---|
| రూ.1,00,000/ వరకు | - | రూ.500/- కనీస మొత్తమునకు లోబడి నిర్ధారించిన మొత్తములో 3 శాతము |
| రూ.1,00,000/- మించి | - | రూ.3,000/- కనీస మొత్తమునకు లోబడి నిర్ధారించిన మొత్తములో 1 శాతము |

(6) అప్పిలేటు అధికార సంస్థ నిర్ణీతపరచిన రూపములో ఫీజును చెల్లించవలెను

4. <u>వివిధ విషయములు:</u>

(1) కేంద్ర విద్యుత్ చట్టము, 2003 యొక్క నిబంధనలకు మరియు ఈ నిబంధనకు లోబడి, ఈ నిబంధనను అమలు పరచుటకు సంబంధించి మరియు అనుసరించవలసిన కార్య విధానమునకు సంబంధించి, మండలి, ఆయా సమయములయందు, ఉత్తరువులను మరియు ఆచరణీయ ఆదేశములను జారీచేయవచ్చును.

(2) మండలి, ఈ నిబంధనలో దేనినైననూ, ఎప్పుడైననూ, తగు విధముగా సవరించవచ్చును.

**(మండలి ఉత్తరువు మేరకు జారీ చేయబడినది)**

**ఎస్. సూర్య ప్రకాశరావు**

**కార్యదర్శి**

# <u>అనుబంధము</u>

కేంద్ర విద్యుత్ చట్టము, 2003 యొక్క 127వ పరిచ్ఛేదము క్రింద

అప్పిలేటు అధికార సంస్థ సమక్షంలో అప్పీలు.

అంతిమ ఉత్తరువుపై అప్పీలు (ఏ.ఎఫ్.ఓ.) ____________

ఏ.ఎఫ్.ఓ. నం. / 20

I. కక్షిదారుల మధ్య:

1. ________________ అప్పీలుదారు

(వినియోగదారుని పూర్తి చిరునామా

సర్వీసు నం. సర్వీసు తరగతితో సహా)

2. ________________ ప్రతివాది

(ప్రతివాది పూర్తి చిరునామా)

i) అనుమతిదారుని పేరు

ii) నిర్ధారణ అధికారి

## <u>విద్యుత్ చట్టము, 2003 యొక్క 127వ పరిచ్ఛేధము క్రింద అప్పీలు</u>

II. 1. దరఖాస్తుదారుని వివరములు:

(ఏ) దరఖాస్తుదారుని పూర్తి పేరు:

(బి) దరఖాస్తుదారుని పూర్తి చిరునామా:

(సి) సంప్రదించవలసిన వ్యక్తి పేరు, హోదా, చిరునామా:

(డి) సంప్రదించవలసిన టెలిఫోను నంబర్లు:

ఫ్యాక్స్ నం:

ఇ-మెయిల్-ఐడి:

2. పంపిణీ అనుమతిదారుని వివరములు:

(ఏ) సంబంధిత సెక్షను అధికారి కార్యాలయము చిరునామా:

(బి) సంబంధిత సబ్ డివిజనల్ కార్యాలయము చిరునామా:

3. నిర్ధారణ అధికారి వివరములు:

(ఏ) పేరు మరియు హోదా:

(బి) చిరునామా

4. సంబంధిత ఆవరణ యొక్క చిరునామా:

5. ఒప్పందపు లోడు / డిమాండు:

6. అమర్చిన మీటరు వివరములు:

7. తనిఖీ తేది:

8. ఆరోపించబడిన అనధికార వినియోగము యొక్క స్వభావము:

9. తాత్కాలిక నిర్ధారణ నోటీసు తేది:

10. తాత్కాలికంగా నిర్ధారించిన మొత్తము:

11. తాత్కాలిక నిర్ధారణపై అప్పీలుదారు అభ్యంతరమును దాఖలు చేసిన తేది:

12. నిర్ధారణ అధికారి అభ్యంతరముపై విచారణ జరిపిన తేది:

III. <u>అప్పీలుకు కారణములు:</u>

(అప్పీలు దాఖలు చేసిన కేసు యొక్క ఆధారములు మరియు అంతిమ ఉత్తరువు ఎందుకు అంగీకార యోగ్యము కాదో కారణములను తెలుపవలెను)

IV. అప్పీలులో వివాదాంశమైన మొత్తము రూ.__________ మరియు ఫీజు రూ. ________ ను చట్టముయొక్క 127వ పరిచ్ఛేధము మరియు నిబంధన నం. _________ ప్రకారం నగదు రూపంలో / డిమాండు డ్రాఫ్టు నం. ___________ తేదీ _____________ ద్వారా చెల్లించబడినది.

V. కేంద్ర విద్యుత్ చట్టము, 2003 యొక్క పరిచ్ఛేధము 127 (5) ప్రకారం ఇరువురు కక్షిదారుల యొక్క సమ్మతితో అంతిమ ఉత్తరువు జారీ చేయబడలేదు.

VI. దరఖాస్తుదారు, వివాదాంశమైన మొత్తములో మూడవవంతు మొత్తము రూ.__________ డిమాండు డ్రాఫ్టు నం. ________________ తేదీ ____________ రూపములో విద్యుత్ చట్టము, 2003 యొక్క 127(2) పరిచ్ఛేధము ప్రకారం అనుమతిదారునికి చెల్లించడమైనది. చెల్లించినట్లుగా రుజువును జతపరచడమైనది.

విన్నపము:

ఇందుమూలముగా______________________________________________

______________________________________________

కోరడమైనది.

దరఖాస్తుదారు.

**<u>సరినిరూపణ</u>**

________________ అనబడే నేను, నాకున్న ఎరుక మరియు సమాచారము మేరకు పై పేరాలలో తెలిపినదంతా నిజమని ప్రకటించుచున్నాను మరియు సరియని విశ్వసిస్తూ ______________ వద్ద ___ తేదీన సరిచూసి సంతకము చేయడమైనది.

స్థలము: దరఖాస్తుదారుని సంతకము

తేదీ: మరియు పేరు.

**గమనిక**: నిబంధన యొక్క ఈ తెలుగు అనువాదము ప్రజా సౌకర్యం నిమిత్తం చేసిన స్వేచ్ఛానువాదం మాత్రమే కాని అధికారిక పాఠంకాదు.